అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాలి

- జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి పాపిరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి పాపిరెడ్డి

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, ఏప్రిల్ 15 : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టే విధంగా ప్రతిఒక్కరూ కృషి చేయాలని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి పాపిరెడ్డి అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా న్యాయవాదులు బాబాసాహెబ్ అంబేద్కర్ సిద్ధాంతాలకనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో జిల్లా న్యాయసేవా సదన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రధాన న్యాయమూర్తి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం భావితరాలకు అందించిన ఘనమైనదని, ఇప్పటికీ మనం అనుసరిస్తున్నామని చెప్పారు. అంతగొప్ప వ్యక్తి అంబేద్కర్ సిద్ధాంతాలను, ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి ఒక్కరికీ ఆమోదయోగ్యంగా ఉన్న ఆయన సిద్ధాంతాలను న్యాయవాదులు తప్పకుండా పాటించాలని, సరైన న్యాయం అందించేందుకు, కక్షిదారుల కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జడ్జిలు, న్యాయవాదులు పాల్గొన్నారు.

మైరుగైన వైద్యం అందించాలి

రాజాపూర్, ఏప్రిల్ 15: మండల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన వైద్యసేవలు అందించాలని అదనపు డీఎంహెచ్‌వో శ్రీధర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు. గర్భిణులు, బాలింతల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని సూచించారు. ఎండాకాలం వడదెబ్బ తగులకుండా ఉండేందుకూ ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, అవసరమైన మందులు ఇవ్వాలని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ మధుసూదన్‌రావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి సమస్య రానీయొద్దు

నర్వ, ఏప్రిల్ 15: వేసవికాలం దృష్ట్యా గ్రామాల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని నర్వ ఎంపీపీ జయరాములు శెట్టి అధికారులకు సూచించారు. సోమవారం నర్వ మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. తాగునీటి సమస్య, విద్యుత్ సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఉపాధి హామీ కూలీలకు పని చేసేచోట సరైన సౌకర్యాలు కల్పించాలని ఏపీవోకు సూచించారు. వైద్యా ఆరోగ్య శాఖ, పశుసంవర్ధక శాఖ, వ్యవసాయం, విద్య, ఆంగన్‌వాడీ, రెవెన్యూ, తదితర శాఖలపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ వీణావతి, జెడ్పీటీసీ జ్యోతి, తాసీల్దార్ మల్లారెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీవో సుదర్శన్, ఏవో గణేశ్‌రెడ్డి, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

రూ.1.10లక్షల నగదు సీజ్

రాజాపూర్(బాలానగర్), ఏప్రిల్ 15 : అనుమతి లేకుండా తరలిస్తున్న నగదును సీజ్ చేసినట్లు బాలానగర్ ఎస్సై తిరుపాజీ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నంద్యాల మండలం, ఎల్కెతండాకు చెందిన బాబూ నాయక్ వాహనంలో రూ.1.10 లక్షలు నగదుతో వెళ్తుండగా మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వద్ద వాహనాల తనిఖీల్లో స్వాధీనం చేసుకుని, సీజ్ చేశామని తెలిపారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Marikal Village కి చెందిన K.Ravi Teja S/o K. Brahmaiah Chary, age 34 years, Occ: Business, R/o H.No.4-104, Hanumanwada, Marikal Village, Marikal Mandal, Narayanpet Dist., **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (5) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు పెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
Residential plot bearing No.34 admeasuring 252.38 Sq.Yrds., out of Sy.No.211/a, situated at Marikal Village Shivara of Marikal Mandal, Narayanpet Dist., Which is bounded as under : **East:** 18Ft. wide Road, **West:** 20Ft wide Road, **North:** Plot No.33, **South:** Plot No.35.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

నేడు మహనీయుల జయంతి వేడుకలు

పాలమూరు, ఏప్రిల్ 15 : మహబూబ్‌నగర్ పాలమూరు విశ్వవిద్యాలయంలో మంగళవారం పీయూ ఎస్సీ,ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో మహనీయుల జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు డైరెక్టర్ డా.కుమార స్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల ఆశయాలను, స్ఫూర్తిని , సమాజం కోసం చేసిన కృషిని స్మరించుకొని, వేడుకలు నిర్వహించుకుంటున్నామన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీసీ లక్ష్మీకాంత్‌రాథోడ్, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ డా.మధుసూదన్‌రెడ్డి, విశిష్ట అతిథులుగా ఓయూ ప్రొఫెసర్లు శ్రీనివాసులు, బెల్లయ్యనాయక్, నాగరాజు హాజరుకానున్నట్లు తెలిపారు. అనంతరం పీయూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ డా.మధుసూదన్‌రెడ్డి సంబంధించిన పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి డా.రాజ్‌కుమార్, పీజీ ప్రిన్సిపాల్ డా.చంద్రకిరణ్, ప్రొ.జైపాల్‌రెడ్డి, శ్రీపతిరావు, డా.బషీర్‌అహ్మద్, డా.కృష్ణయ్య, డా.అర్జున్ కుమార్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Machanpalli Village కి చెందిన Pasula Jaya Raghuram S/o Pasula Srinivasulu, age 29 years, Occ: Business, R/o H.No.4-75, Machanpalli Village, Mahabubnagar Mandal & Dist., **Applicant / Borrower,** Yata Srinivasulu @ Pasula Sriramulu S/0o Sriramulu, age 57 years, Occ: Business, R/o H.No.4-75, Machanpalli Village, Mahabubnagar Mandal & Dist., **Co-Borrowers/Prop. Holders** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (5) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు పెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
Residential house bearing No.1-124, constructed in residential plot admeasuring 412.72 Sq.Yrds., plinth area 671.33 SFt., situated in Sy.No.371, at Machanpalli Village, Mahabubnagar rural Mandal, Mahabubnagar Dist., Which is bounded as under : **East:** Open place of P.Srinivasulu, **West:** 10 Ft. Road, **North:** Open place of Shashikala Reddy, **South:** House of Satyamma & Chapali Chinnaiah.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Devarkadra Village కి చెందిన Yerukali Venkateshwarlu S/o Chinna Sayanna, age 50 years, Occ: Business, R/o H.No.1-102, Devarkadra Village& Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower / Prop. Holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (5) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు పెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
Unnumbered residential plot admeasuring 204 Sq.Yrds., out of Sy.No.578/U, situated at Devarkadra Village Shivara of Devarkadra Mandal, Mahabubnagar Dist., Which is bounded as under : **East:** 15Ft. wide road, **West:** Land of Anjaneyulu, **North:** Open place of Ramulu, **South:** Land of Pedda Anjaneyulu.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

వాటర్ ఫిల్టర్ అందజేత

ఊట్కూర్, ఏప్రిల్ 15: విద్యార్థులకు సురక్షిత తాగునీరు అందించాలనే లక్ష్యంతో శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక జీపీఎస్‌కు వాటర్ ఫిల్టర్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకటయ్య, కాంప్లెక్స్ హెచ్‌ఎం సురేశ్, పాఠశాల హెచ్‌ఎం శ్రీవిద్య, శిక్షణ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

- మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 15 : వేసవిలో గ్రామ, పట్టణాల్లో తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రవినాయక్ తెలిపారు. సోమవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో తాగునీటి సమస్యపై మండల ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు, మిషన్ భగీరథ ఏఈ, డీఈలు, ఎంపీవోలతో కలెక్టర్ రవినాయక్ వెబెక్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్‌డీఎఫ్ ద్వారా తాగునీటికి సంబంధించి బోర్‌వెల్, మోటర్, పైప్‌లైన్ పనులను వారం రోజులో పూర్తి చేయాలన్నారు. తాగునీటికి సమస్యలు ఉన్న చోట బోర్ వెల్ ఏర్పాటు చేసి, మోటరు బిగించాలని తెలిపారు. నీటి సమస్యలపై ఏఈ, డీఈలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. భూగర్భజలాల నివేదిక ప్రకారం బోర్లను ఫ్లషింగ్ డిపెనింగ్, గేట్‌వాల్స్, మోటర్లు, చేతిపంపులు, పైప్‌లైన్ లీకేజీ వంటివి మరమ్మతు చేయాలని ఆదేశించారు. గ్రామ, పట్టణాల్లో మిషన్ భగీరథ ద్వారా సరఫరా అయ్యే నీటిని ఎలాంటి ఇబ్బంది లేకుండా, క్రమం తప్పకుండా సరఫరా చేయాలని తెలిపారు. నీటి ట్యాంక్‌లను బ్లీచింగ్ పౌడర్‌తో క్లోరినేషన్ చేయాలని, నల్లాల ద్వారా వచ్చే నీటిని వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో తాగునీటి సరఫరాపై రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. మొక్కలు ఎండిపోకుండా కాపాడాలని, పల్లె ప్రకృతి వనాలు, అవెన్యూ, బ్లాక్ ప్లాంటేషన్ మొక్కలకు, జంతువులకు నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు, డీపీవో వెంకటేశ్వర్లు, డీఆర్‌డీవో నర్సింహులు, ఏఈ, డీఈలు పాల్గొన్నారు.

పనులు పూర్తి చేయాలి

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వం పాఠశాల మౌలిక వసతుల కల్పన, మరమ్మతు పనులు జూన్ 21లో పునాణ్యతతో పూర్తి చేయాలని కలెక్టర్ రవినాయక్ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ తమ ఛాంబర్‌లో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో తాగునీటి సౌకర్యం, తరగతి గదుల మరమ్మతు, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లు ఉపయోగంలోకి తీసుకురావలని సూచించారు. బాలికల కోసం నూతనంగా అదనపు టాయిలెట్లు నిర్మించాలన్నారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డీఆర్‌డీవో నర్సింహులు, విద్యాధికారి రవీందర్ పాల్గొన్నారు.

కార్యకర్తలతో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

కార్యకర్తలతో తరలిన ఎమ్మెల్యే

జడ్చర్లటౌన్, ఏప్రిల్15: నారాయణపేటలో నిర్వహించిన సీఎం రేవంత్‌రెడ్డి సభకు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో కలిసి వాహనాల్లో తరలివెళ్లారు.

ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

భూత్పూర్, ఏప్రిల్ 15: సిద్దాయపల్లిలో సోమవారం ఆంజనేయస్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమండ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

రక్తహీనత లేకుండా చర్యలు తీసుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 15 : విద్యార్థుల్లో రక్తహీనత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. సోమవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో ఆర్‌బీఎస్‌కే కార్యక్రమంపై వైద్య ఆరోగ్య శాఖ, ఆర్‌బీఎస్‌కే బృందాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత వరకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించిన విద్యార్థుల వివరాలు తెలుసుకున్నారు. రక్తహీనత ఉన్న విద్యార్థులకు ఎలాంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఆర్‌బీఎస్‌కేలో విద్యార్థులకు చేసిన టెస్టుల వివరాలు, పదిశాతం లోపు హెచ్‌బీ ఉన్న విద్యార్థుల జాబితా, ఎనీమియా ఉన్న విద్యార్థులకు మందులు పంపిణీ చేస్తున్న ఆశ, ఏఎన్‌ఎంల వివరాల జాబితాను ఇవ్వాలన్నారు. వైద్య పరీక్షలు చేసిన విద్యార్థులకు మందులను పంపిణీ చేస్తున్నట్లు డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి తెలిపారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్(ట్రైనీ) గరిమా నరుల, డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి, డీఐవో శైలజ పాల్గొన్నారు.

అసిస్టెంట్ కలెక్టర్(ట్రైనీ)గా గరిమా నరుల

నారాయణపేట, ఏప్రిల్ 15 : పేట అసిస్టెంట్ కలెక్టర్(ట్రైనీ)గా గరిమా నరుల నియమితులైన ట్లు కలెక్టర్ శ్రీహర్ష తెలిపారు. పేట జిల్లాలో శిక్షణ ని మిత్తం 2023 బ్యాచ్‌కు చెందిన గరిమానరుల అసిస్టెంట్ కలెక్టర్(ట్రైనీ)గా వ్యవహరించనున్నట్లు పేర్కొన్నారు.

ఓటింగ్‌లో యువత చురుగ్గా పాల్గొనాలి

- జిల్లా స్వీప్ నోడల్ అధికారి శ్రీధర్‌సుమన్

మాట్లాడుతున్న జిల్లా స్వీప్ నోడల్ అధికారి శ్రీధర్‌సుమన్

పాలమూరు, ఏప్రిల్ 15 : మహబూబ్‌నగర్‌లోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో స్వీప్ (సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) కార్యక్రమంలో భాగంగా, అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సింపోజియం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా స్వీప్ నోడల్ అధికారి డా.శ్రీధర్‌సుమన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓటరు చైతన్యం తీసుకురావడానికి రాష్ట్ర ఎన్నికల సంఘం పలు కార్యక్రమాలు రూపొందిస్తున్నదని అన్నారు. 18 ఏండ్లు దాటిన ప్రతివారు కొత్త ఓటరుగా నమోదు కోసం కృషి చేయాలన్నారు. ఎన్నికల పర్వం.. దేశానికి గర్వం అనే నినాదంతో విద్యార్థులు, వలంటీర్లు ఎన్నికల కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి

సోమవారం కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో భారత దేశ విద్యా సామాజిక, తాత్విక దృక్పథాలు మహనీయుల పాత్ర అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.విజయ్‌కుమార్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావుపూలే, డా.బీఆర్.అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రావు వారి ఆశయాల, వారి పద్ధతుల గురించి వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, లైబ్రేరియన్ ఆంజనేయులు, అధ్యాపకులు, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

పీయూలో ప్రాంగణ ఎంపికలు

ప్లేస్మెంట్‌డ్రైవ్‌లో మాట్లాడుతున్న పీజీ ప్రిన్సిపాల్ చంద్రకిరణ్

పాలమూరు, ఏప్రిల్15: స్థానిక పాలమూరు విశ్వవిద్యాలయంలోని సెమినార్ హాల్‌లో సోమవారం దివిస్ ల్యాబ్స్ ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీజీ ప్రిన్సిపాల్ డా.చంద్రకిరణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవకాశాలు ముందుకు వచ్చినప్పుడు వాడుకోవాలని, ఆత్మ విశ్వాసంతో క్రమశిక్షణతో హాజరై పీయూ పేరు నిలబెట్టాలని అన్నారు. అదేవిధంగా మంచి నడవడిక, మాట్లాడే నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ ప్లేస్మెంట్‌డ్రైవ్‌కు ఎంఎస్సీ కెమిస్ట్రీ, మైక్రోబయాలజీ, ఇంటిగ్రేడ్ కెమిస్ట్రీ, ఎంఫార్మసీ, బీఫార్మసీ, బీఎస్సీ విద్యార్థులు మొత్తం 65మంది హాజరయ్యారని ప్లేస్మెంట్ అధికారి డా.అర్జున్‌కుమార్ తెలిపారు. అనంతరం వారికి దివిస్ ప్రతినిధి హరికృష్ణ మౌఖిక పరీక్ష నిర్వహించారు. పరీక్ష ఫలితాలను నెలరోజుల్లో వెల్లడిస్తామని తెలిపారు.

నవాబ్‌పేటలో మహిళ దారుణ హత్య

- ఇంట్లోనే హత్య చేసి తాళం వేసిన హంతకులు
- కుళ్లి పోయిన మృతదేహం

నవాబ్‌పేట, ఏప్రిల్ 15: వివాహితను హత్య చేసి ఇంట్లోనే ఉంచి తాళం వేసిన ఘటన మండల కేంద్రంలో సోమవారం ఆలస్యంగా వెలుగుచూసింది. ఎస్సై అభిషేక్‌రెడ్డి కథనం ప్రకారం నవాబ్‌పేటకు చెందిన పురుగుల లక్ష్మమ్మ(48)కు, అమ్మాపూర్ గ్రామానికి చెందిన చెన్నయ్యతో 25ఏండ్ల క్రితం వివాహమైంది. 1999లో చెన్నయ్య మృతి చెందడంతో ఆమె తన తల్లిగారి ఊరు నవాబ్‌పేటకు వచ్చి, ఇల్లు నిర్మించుకొని ఇక్కడే ఒంటరిగా ఉంటోంది. రెండ్రోజుల కిందట పురుగుల లక్ష్మమ్మను గుర్తు తెలియని వ్యక్తులు తలపై కొట్టి దారుణంగా హత్య చేశారు. ఇంటికి తాళంవేసి పరారయ్యారు. మృతదేహం కుళ్లిపోయి దుర్వాసన రావడంతో వారి బంధువులు సోమవారం ఇంటి తాళాలు పగులగొట్టి పరిశీలించగా లక్ష్మమ్మ మృతదేహం కనిపించింది. విషయం తెలుసుకున్న మహబూబ్‌నగర్ రూరల్ సీఐ గాంధీనాయక్ ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి, విచారణ ప్రారంభించారు. డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, హంతకులను గుర్తించేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు సీఐ గాంధీనాయక్ తెలిపారు. లక్ష్మమ్మ కుమారుడు ప్రకాశ్ 8వ బెటాలియన్‌లో ఏఆర్ కానిస్టేబుల్. తమిళనాడులో ఎన్నికల విధుల్లో ఉన్నారని తెలిసింది.

లక్ష్మమ్మ (ఫైల్)

హుబ్లీలో పెద్దజట్రం వాసి మృతి

- బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని సీఐటీయూ డిమాండ్

ఊట్కూర్, ఏప్రిల్ 15: మండలంలోని పెద్దజట్రం గ్రామానికి చెందిన నీరటి బాలప్ప(50) కర్ణాటక రాష్ట్రం హుబ్లీకి వలస వెళ్లారు. రెండ్రోజుల కిందట మృతి చెందడంతో, సోమవారం మృత దేహాన్ని స్వగ్రామానికి తరలించి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకట్రామారెడ్డి, కార్యదర్శి బాల్‌రాం పరామర్శించారు. భవన నిర్మాణ కార్మికుడి మృతిపై సంతాపం ప్రకటించి, శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ మృతుడు బాలప్ప, అతని భార్య ఇదే గ్రామానికి చెందిన గుంపుమేస్త్రీ ముష్కే రాము రూ.1.50లక్షలు అప్పుగా ఇచ్చి, నెలకు ఒక్కొక్కరికీ కేవలం రూ.5వేలు ఇస్తూ కర్ణాటక రాష్ట్రంలోని హుబ్లీ జిల్లాలో భవన నిర్మాణ పనులు చేయించుకున్నాడన్నారు. తొమ్మిది నెలలుగా కుటుంబం కనీస అవసరాలపై పట్టించుకోలేదని, వీరి అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని హుబ్లీలో అతను మృతి చెందిన ప్రదేశాన్ని కూడా అక్కడే ఉంటున్న అతని భార్యకు చూపకుండా, శవానికి పోస్టుమార్టం నిర్వహించకుండా గోప్యంగా స్వగ్రామానికి తరలించారని తెలిపారు. గుంపు మేస్త్రీపై కేసు నమోదు చేసి చట్టపరంగా శిక్షించాలని, కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

గంజాయి పట్టివేత

- కేసు నమోదు

నారాయణపేట, ఏప్రిల్ 15 : మాగనూర్ మండలం కొత్తపల్లిలో గంజాయి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని ఎక్సైజ్ అధికారులు పట్టుకున్న ఘటన సోమవారం చోటు చేసుకున్నది. సీఐ అశోక్ కథనం మేరకు కొత్తపల్లికి చెందిన మల్లేశ్ గంజాయి విక్రయిస్తున్నట్లు ఎక్సైజ్ పోలీసులకు సమాచారం అందగా ఎస్సైలు శిరీష, గురువయ్య తమ సిబ్బందితో దాడులు నిర్వహించి మొత్తం 380 గ్రాములు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితున్ని అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. ఎవరైనా గంజాయి విక్రయిస్తున్నట్లు తెలిస్తే 8712658873 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. కార్యక్రమంలో సిబ్బంది సూర్యనారాయణ, రమేశ్, కృష్ణవేణి, రాంరెడ్డి, సంతోష్, గౌషియా, రహమాన్, సౌమ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

గండీడ్, ఏప్రిల్ 15: బైక్‌పై వెళ్తూ ట్రాక్టర్‌ను ఢీ కొనడంతో ఇద్దరు గాయపడిన ఘటన గండీడ్ విశ్వాభారతి కళాశాల సమీపంలో చోటుచేసుకున్నది. స్థానికుల కథనం మేరకు జంగంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నరేశ్, స్వప్న బైక్‌పై నంచర్ల గేట్ వైపు వెళ్తుండగా ట్రాక్టర్‌ను ఢీ కొట్టడంతో ఇద్దరికీ కాళ్లు విరిగి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు 108కు సమాచారం అందించగా, మహబూబ్‌నగర్ జిల్లా దవాఖానకు తరలించారు.

నేడు బీఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం

ఊట్కూర్, ఏప్రిల్ 15: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ మండల కార్యకర్తల సన్నాహక సమావేశాన్ని మంగళవారం సింగారం చౌరస్తాలోని పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహిస్తున్న ట్లు పార్టీ మండలాధ్యక్షుడు లక్ష్మారెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగే సమావేశానికి బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, పేట మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, అంజయ్య యాదవ్ హాజరవుతారని తెలిపారు. మండలంలోని అన్నిగ్రామాల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు హాజరుకావాలని పేర్కొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం

దేవరకద్ర, ఏప్రిల్ 15: మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీపీ రమాదేవి, ఎంపీడీవో శ్రీనివాసులు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు, పూర్తి నివేదికలతో విధిగా హాజరుకావాలన్నారు. అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు హాజరుకావాలన్నారు.

కేసీఆర్ పాలనలో రైతులకు ప్రాధాన్